"ఈ వూరికి ఎలక్ట్రి వస్తాదంట! నా పని ఏమైపోతాదో ?" అనే ఆలోచనతో బిరువెక్కి పోయిన అప్పన్న నిచ్చెన మెట్టుమీద బొమ్మలా నిల్చుండి పోయాడు.

ఆ వూరి పంచాయితీ వీధి దీపాలు వెలిగించడం అప్పన్న పని. సూరీడు వెళ్లిపోగానే అప్పన్న డ్యూటీ ఆరంభం. చీకట్లను తుడిచి రాజవీధిన వెలుగుల్ని వెదజల్లేవాడు నిత్యం. అజ్ఞానపు చీకట్లను

కథ

# రోజులు మారా

తొలగించి విజ్ఞానపు వెలుగుల్ని వెదజల్లే మహాత్ముడిలా కన్పించేవాడు ఆక్షణాన అప్పన్న. అయినా అప్పన్న జీతం నెలకు నలభై. మునిమాపు వేళ తను వెలిగించి వెళ్లిన దీపాలను దొంగ పొద్దు వేళ వచ్చి పరామర్శించి వెళ్లేవాడు. కొండెక్కిన దీపాలను మళ్లీ వెనక్కి పిలిచి వెళ్లేవాడు. పంచాయితీ వాళ్లిచ్చే జీతం కాక అరెకరం పొలమూ — ఆరుగురు పిల్లలూ. అప్పన్న ఆస్థి. ఆ అరెకరం అయ్యో పోతూ పోతూ యిచ్చి వెళ్లిందే! సకాలంలో వానలు కురిస్తే దాని మీద వంద రూపాయలు ఆదాయం. నిచ్చెన మీది అప్పన్నను గురించి సంక్షిప్తంగా యిది.

అప్పన్న ఆలోచనలు యెంతకూ తెగడంలేదు. "అయినా మదిసికి అంత స్వార్థం పనికిరాదు. నావొక్కడి కోసాన వచ్చే ఎలక్ట్రి యెందుకు ఆగి పోవాల ? పక్కూళ్లన్నీ ఎలక్ట్రితో యెలిగి పోతుంటే మా వూరు మాత్రం యెల గద్దూ? అప్పుడు యీ వూరికి సినిమాకూడా వస్తాది కాబోలు! తప్పదియ్యా యీ వూరొస్తే తప్పకుండా బొమ్మ సూడాల. మా పెసిడెంటు బాబు అంతస్థుల మేడ దగధగలాడి పోతుంది కామోసు. సూడాల ఎట్టుంటదో? రెడ్డిబాబు అద్దాల మేడ మాత్రం తక్కువా? సామి గాలి గోపురానికి రంగు బల్బు లెడితే — జిమ్మదియ్యా ఆ వైభవం సూడాల. భగమంతుడు కళ్లు తెరిచి పెద్దదాని పెళ్లి కుదిర్తే పెళ్లి పందిట్లో బాబు నడిగి ఎలక్ట్రి లాగిం

"చాల ....".

తెగిపోయిన ఆలోచనలతో నిచ్చెన మెట్లుదిగి, నిచ్చెన భుజాన వేసుకుని మరో సెమ్మెవైపు నడిచాడు అప్పన్న.

మరో ఆరు నెలలకు మంత్రిగారు రావడం — ఎలక్ట్రి దీపాలు వెలగడం జరిగింది ఆవూళ్లో. అప్పన్న వుద్యోగంతో పాటు — నూనె దీపాలు కూడా విశ్రమించినాయ్. ఏభై యేళ్ల అప్పన్నకు యిక మిగిలింది అ రె క ర ం గుండె గుబగుబ లాడింది అప్పన్నకు తిరిగి తిరిగి సగం కాళ్లు అరిగాక "చూద్దాంలే పోరా" అన్న వరాన్ని పెసిడెంటు బాబు దగ్గర పొందకలిగాడు అప్పన్న.

సంసారం గడవడం కష్టమైపోయింది. మసక చీకటి బ్రతుకు కటిక చీకటిగా మారింది చాలా కాలంగా అప్పన్న కుటుంబం బ్రతకడానికే తిన డానికి అలవాటు పడింది. ఇప్పుడు అది

# రాయూ ?

కథ

- శ్రీ ర మ ణ

పొలమూ — ఆడదీ- ఆరుగురు పిల్లలూ —

వూరంతా కొత్త వెలుగుల్ని నింపుకున్నది. అప్పన్న గుడిసెలో కటిక చీకటి కాపురం చేస్తోంది. నెలనెలా వచ్చే నల్భై లేదు. ఏదైనా వేరే పని చూపించమని పెసిడెంట్ బాబు కాళ్లట్టుకుందామంటే కాళ్లివ్వడానికి కూడా ఆ బాబుకు తీరికలేదు. పెసిడెంటు బాబు మాట తేల్చుకోకుండా యింకో బాబు దగ్గర కెళ్లడం అపచారమని తెలుసు అప్పన్నకు. దానికి పడే శిక్షేమిటో తల్చుకుంటేనే కూడా గగనమై పోతోంది. ఆడదీ, పెద్దదీ కూలికి పోయి తెచ్చే మూడు రూపాయలలో పూట గడవడమే కష్టంగా వుంది సకాలంలో వానలు లేక వచ్చే నాలుగు జొన్నకంకులు కూడా రాలేదు ఆ అరెకరంలో నుంచి.

పెసిడెంట్ బాబు చూద్దాంలే పోరా అవి చాలా కాలమైంది. మరోసారి అతి కష్టం మీద వారి దర్శనం చేసుకో కలిగాడు అప్పన్న. మళ్లీ అదే మాట వచ్చింది శ్రీవారి నోటి నుంచి 'చూద్దాంలే'

అనే వేదానికి అర్థమేమిటో రాజకీయ నిఘంటువులు చూడని అప్పన్నకు తెలియదు అందుకే యింకా కొండంత ఆశతో బ్రతుకు తున్నాడు

మరో ఆరు నెలలు కష్టంగా కళ్ళ ముందు కదలి పోయినై. వూరంతా సందడిగా వుంది, ఆఫీసర్లూ, జీపుకార్లతో, "నాగార్జున సాగరం కాలవ వస్తోందంట మన వూరు" అన్నారొకరు. "అవునౌను నాకూతెలిసింది'' అన్నది యింకోగొంతు "గంగమ్మ కదలి వస్తోంది. అదుగో అందెల సవ్వడి''

అన్నాడేక భావుకుడు "మనం పెసిడెంట్ గా వుండట మేమిటి? ఇంకా రాక పోవడ మేమిటి?" మీసం మెలి వేశాడు పెసిడెంటు బాబు 'చిత్రం! చిత్రం!'

భజన కర్తు తాలూకు – వో గళం.

త్వరలోనే కాలవల ప్లానుల పని పూర్తయింది. పెద్ద కాలవ, పిల్లకాలువలకు గుర్తులు పెట్టారు. అప్పన్న జీవితంలో మళ్ళీ ఆశాజ్యోతి మెరిసింది తన అరెకరం ప్రక్క నుంచే పెద్ద కాలవ పోతుంది. ఇక తన పొలంలో బంగారం పండుతుంది, నేలుంది, నీళ్ళన్నై ఓపిక వుంది. ఇంకేమిటి నాకు లోటు అనుకున్నాడు.

వూరంతా సంబరంగా వుంది. పెసిడెంటు బాబుకి రెండు వందల ఎకరం వుంది దాదాపు పదెకరాలు కాలవల క్రింద పోతుందని చెప్పుకుంటున్నారు జనం. 'మరి కాలవలు స్థలం మించి గాక వింగి మించి పోతాయంట్రా' అని పని పెట్టుకున్నాడు పెసిడెంటు బాబు.

రెడ్డి బాబుకీ దాదాపు అంతా వుంది. కాలవల క్రింద ఇరవై ఎకరం కోత.

"అయితే మాత్రం ఏం. కాలవొడ్డు పొలాలౌతాయ్ నావి" అను కున్నాడు రెడ్డి బాబు.

ఇట్లా పెద్ద బాబు లిద్దరూ వరుకు పోవడం ఆ పల్లెలో కొందరికి అయిష్టంగా తోచింది.

"ఇరవై కాదు. నే తల్చుకుంటే వీడి దంతా కాలవల క్రింద లాగించెయ్ గలను అని పెసిడెంటు బాబు అనేట్టు చేశారు.

"ఏడికాదు. నే తల్చుకుంటే వీడికే ఆగతి పట్టించ గలను" అనక తప్పింది కాదు రెడ్డి బాబుకి –

హైదరాబాద్ వెళ్ళిన రెడ్డిబాబు వారం రోజుల తర్వాత క్రొత్త ప్లానులతో జీపు దిగాడు. పూర్వపు ప్లానులు మారినై. పెసిడెంటు పొలం పాతికెకరాల దాకా కాలవల క్రింద తెగింది. రెడ్డిబాబుది సెంటుకూడా తెగలేదు అప్పన్న అరెకరం పెద్ద కాలవగా మారింది.

ఏమీ చెయ్యలేని అప్పన్న ప్రభుత్వం యిచ్చిన నష్టపరిహారం నాలుగు వందలూ చేతికి తీసుకుని అప్పుడప్పుడు పెద్దబాబుల దగ్గర తీసుకున్న అప్పులు సర్దాడు.

ఇక అప్పన్నకు మిగిలింది ఆడదీ – ఆరుగురు పిల్లలూ – ఎలక్ట్రి లేని మరో వూరు వైపు నడిచాడు అప్పన్న.